# 2021 డిసెంబర్ 4న జరిగిన సమావేశం యొక్క మినిట్స్

## సమయం: సా: 7:30

## హాజరైన సభ్యులు: 27

| | | |
|---|---|---|
| చంద్రబాబు జెవి | హరిబాబు బలివాడ | కృష్ణారావు డబ్బీరు |
| కృష్ణవేణి | మాధురి రోజా | మహేశ్వర్ నాగుమంత్రి |
| నరహరినాథ్ శేఖరమంత్రి | నరేష్ పట్నాయక్ దషిమంత్రి | నరసింహారావు మంత్రి |
| పద్మజ గొలబ | రాజశేఖర్ రావు పాలతేరు | రవి కరకవలస |
| సందీప్ కొట్టాకి | శ్రీధర్ రావు గొలబ | సురేష్ డబ్బీరు |
| యజ్ఞ వివేక్ | | |

ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన మన సమాజ సభ్యులు పాల్గొన్నారు.

- ఆంధ్ర ప్రదేశ్ – 2
- తెలంగాణ – 10
- ఛత్తీస్గఢ్ – 3
- గుర్తింపబడనివారు – 1

## సమావేశ సారాంశం

ఈ సమావేశానికి ప్రధాన ఎజెండా, మన కుల సమాజంలో వివిధ సంఘాలు మరియు వ్యక్తులు చేపట్టే వివాహ పరిచయ సేవలు పరస్పర సహకార రీతిలో నిర్వహించే అవకాశాన్ని అన్వేషించడం.

సభ్యుల పరిచయాల తరువాత నరేష్ సహకార వివాహ సేవల ప్రతిపాదనను వివరించాడు. ప్రతిపాదన యొక్క ముఖ్య అంశాలు:

- వివాహ పరిచయ సేవలు అందించే అన్ని అసోసియేషన్ లు మరియు వ్యక్తులు మన వెబ్ సైట్ లో సంబంధిత వధువులు మరియు వరుల వివరాలను (ప్రొఫైల్స్) నమోదు చేయవచ్చు.

- ప్రస్తుతం, ఏవైనా విచారణలు నరేష్ కు నేరుగా వస్తున్నాయి. కొత్త ప్రతిపాదనలో, నమోదు చేసిన అసోసియేషన్ లు మరియు ఇన్విడ్యూయల్స్ కు ప్రొఫైల్స్ ట్యాగ్ చేయబడతాయి.
- ఎవరైనా (పైన చెప్పిన సంఘాలు మరియు వ్యక్తులు కానివారు) నేరుగా ప్రొఫైల్స్ నమోదు చేస్తే అవి నరేష్ కు ట్యాగ్ చేయబడతాయి. ఆ తరువాత ఒక ధ్రువీకరణ ప్రక్రియలో ఆ ప్రొఫైల్స్ ని ట్యాగ్ చేయాల్సిన అసోసియేషన్ లు లేదా వ్యక్తులను గుర్తించడం జరుగుతుంది. సాధారణంగా, ఇది తల్లిదండ్రుల ప్రస్తుత నివాసం లేదా స్వగ్రామం ఆధారంగా నిర్ణయించబడుతుంది.
- ట్యాగింగ్ తో, ప్రొఫైల్స్ పై ఎవరియాన్ విచారిస్తే వారు సంబంధిత అసోసియేషన్ లు మరియు వ్యక్తులకు కు డైరెక్ట్ చేయబడతాయి. ట్యాగ్ చేయని ప్రొఫైల్స్ నరేష్ కే డైరెక్ట్ చేయబడతాయి.
- ప్రస్తుతం వెబ్ సైట్ లో ప్రొఫైల్స్ కు ఎలాంటి కాంటాక్ట్ నెంబరు ఇవ్వటం లేదు. ప్రతిపాదిత అమలులో అసోసియేషన్ లు లేదా వ్యక్తులను సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ ఉంటుంది. వధువులు/వరులు లేదా వారి తల్లిదండ్రుల కాంటాక్ట్ నెంబర్లు ఎప్పటిలాగే చూపించబడవు, వాటిని అడిగేవారికి వెల్లడించడం అనేది ఆయా సంఘాలు మరియు వ్యక్తుల విచక్షణకి వదిలివేయబడుతుంది.

ఈ ప్రతిపాదన సమర్పించిన తరువాత, నరహరినాథ్ skiv.online వెబ్ సైట్ లో వివావా వేదిక ప్రదర్శన ఇచ్చారు, ఇప్పటివరకు చూడని వారి ప్రయోజనం కోసం.

తదనంతరం, ప్రతిపాదిత అమలు ఎలా ఉంటుందో చూపించారు, అక్కడ ప్రొఫైల్స్ సంఘాలులు లేదా వ్యక్తులకు ట్యాగ్ చేయబడతాయి, తద్వారా ఆ ప్రొఫైల్స్ లో వారి కాంటాక్ట్ నెంబర్లను చూపబడతాయి.

దీని తరువాత జరిగిన చర్చలో ప్రతిపాదిత చాలా మంది సభ్యులు మద్దతు తెలిపారు. అయితే, ఈ రకమైన "వికేంద్రీకరణ" సమస్యలకు దారితీస్తుందని, దీనిని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని కూడా హెచ్చరించడం జరిగింది.

సంబంధిత సంభాషణలో, వివాహ వేదికాలో రిజిస్టర్ చేసుకునే దశలు/ప్రక్రియను చూపించే వీడియోను తయారు చేయాలని మరియు SKIV యూట్యూబ్ పేజీలో పోస్ట్ చేయాలని సూచించడం జరిగింది. అలాగే, కొంతమంది వ్యక్తులు మ్యాచ్ మేకింగ్ ను వాణిజ్య వృత్తిగా నిర్వహిస్తున్నారని, వారిని మనలో చేర్చుకొని వివాహ వేదిక సజావుగా పనిచేసేలా చూసుకోవాలని, అదే సమయంలో, వారి ఆదాయ వనరును ఆటంక పరచకూడదని సలహా ఇవ్వడం జరిగింది.

ఆన్ లైన్ స్వయంవరం పై కూడా చర్చ జరిగింది. ఇదివరలో కూడ్స్ ఒక సమావేశంలో ఇది చర్చించబడింది మరియు దీనిపై ఒక కార్యాచరణ అంశం పెండింగ్ లో ఉంది.

వ్యక్తీకరించిన వివిధ అభిప్రాయాల ఆధారంగా, మనం ఒకొక్క అడుగు వేసి జాగ్రత్తగా ముందుకు వెళ్లాలని అంగీకరించబడింది.

ఈ సమావేశం నుంచి కార్యాచరణ అంశాల కొరకు, దిగువ టేబుల్ చూడండి.

# కార్యాచరణ చేయవలిసిన అంశాలు:

| *ప్రస్తుత సమావేశం నుండి* | | | |
|---|---|---|---|
| కార్యక్రమం | ప్రతిపాదించబడిన చర్య | బాధ్యతాయుత సభ్యులు | సుమారు గడువు |
| వివాహ వేదిక | • నరేష్ కొందరిని గుర్తించి వారి ఇమెయిల్ ఐడిలను సేకరించాలి.<br>• వెబ్ సైట్ లో ట్యాగింగ్ ఫీచర్ ను అమలు చేసే విషయం నరహరి చూసుకోవాలి. నరేష్ చే గుర్తించబడ్డ వారు వెబ్ సైట్ లో సభ్యులుగా రిజిస్టర్ చేయబడతారు, వారి యూజర్ నేమ్ మరియు పాస్ వర్డ్ లు వారికి అందించబడతాయి. | నరేష్ దసిమంత్రి<br>నరహరినాథ్ శేఖరమంత్రి | శనివారం, డిసెంబర్ 18, 2021 |
| *గత మీటింగ్ మినిట్స్ నుంచి ముందుకు తీసుకువెళ్ళబడిన ఇతర చర్య అంశాలు* | | | |
| కార్యక్రమం | ప్రతిపాదించబడిన చర్య | బాధ్యతాయుత సభ్యులు | సుమారు గడువు |
| వెబ్ సైట్ | • NRI పేజీ పరిగణించండి. | రవి కరకవలస | శనివారం, డిసెంబర్ 18, 2021 |
| | • ఇంటిపేర్లు మరియు గోత్రములపై పూర్తి సమాచారం కొరకు ఆర్ కె రావు గారిని సంప్రదించాలి. | నరహరినాథ్ శేఖరమంత్రి | శనివారం, డిసెంబర్ 18, 2021 |
| సభ్యుల డేటా సేకరణ | • ఒక మెంబర్ డైరెక్టరీ కోసం ప్రణాళిక చేయాలి. (మొదట ఆగస్టు 15 కి అనుకున్నాం.) | రవి కరకవలస | శనివారం, డిసెంబర్ 18, 2021 |
| వివాహ వేదిక | • ఆన్ లైన్ "స్వయంవరం" వంటి ఇతర కార్యక్రమాల సాధ్యాసాధ్యాలపై మేధోమధనం చేయాలి. | నరేష్ దసిమంత్రి | శనివారం, డిసెంబర్ 18, 2021 |

| | | | |
|---|---|---|---|
| | • రెండవ వివాహం కోరుకునే వారికి ఒక సరైన సందేశాన్ని (వాట్సప్, వెబ్ సైట్ కోసం) తయారు చేయాలి. | నరేష్ దసిమంత్రి | శనివారం, డిసెంబర్ 18, 2021 |
| సమాజానికి సాధారణ ప్రయోజనాలు | • "OBC హోదా కొరకు పోరాటం" పై 1-2 పేజీల సంక్షిప్త పత్రం సృష్టించాలి.<br>• ఆస్తి వారసత్వం మరియు వీలునామాలకు సంబంధించిన చట్టపరమైన అంశాలపై సమావేశం నిర్వహించాలి. | నరసింహారావు మంత్రి | శనివారం, డిసెంబర్ 18, 2021 |
| సమాజ వ్యాపార వేదిక | • MSME వ్యవస్థాపకతపై ఆన్‌లైన్ సెషన్ | చేతన్ మరియు నరేష్ | శనివారం, డిసెంబర్ 18, 2021 |
| | • మన సంఘంలో వ్యాపారవేత్తల నెట్ వర్కింగ్ ని ప్రోత్సహించే విజన్ తో 1-2 పేజీల కరపత్రం సృష్టించాలి.<br>• కరపత్రంలో ఉండవలిసిన అంశాలు:<br>○ క్రమం తప్పకుండా కలుసుకోవడానికి, ఆలోచనలను పంచుకోవడానికి, సహాయం కోరడానికి, వ్యాపారాన్ని ప్రోత్సహించడానికి ఒక వేదికను ఏర్పాటు చేయడం.<br>○ మన సంఘంలో వ్యాపారవేత్తల యొక్క మొత్తం సమాచారాన్ని హ్యాండిల్ చేయడానికి వెబ్ సైట్ పేజీని నిర్మించడం.<br>○ స్వయం ఉపాధి, వ్యాపార అవకాశాలు, ఉపాధి అవకాశాలు, వృత్తిపరమైన సేవలు (సిఎలు, లాయర్లు మొదలైవారు), ఆర్ వోసి విషయాలు, ఎంఒయులు, ఐటి మరియు ఇతర రిటర్న్ లు మొదలైన అంశాలను కవర్ చేయాలి. | సందీప్ కొట్టకి | శనివారం, డిసెంబర్ 18, 2021 |
| *ఈ మీటింగ్ మినిట్స్ వ్రాసే నాటికి పూర్తి చేయబడినచర్య అంశాలు* | | | |
| కార్యక్రమం | ప్రతిపాదించబడిన చర్య | బాధ్యతాయుత సభ్యులు | తేదీ |

| | | | |
|---|---|---|---|
| | *(ఏమి లేవు)* | | |

**సమావేశం సా: 9:20 గంటలకు ముగిసింది.**